

# పారదర్శకంగా ఉపాధ్యాయుల పదోన్నతులు

నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయ పదోన్నతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభం అయిందని,ఉపాధ్యాయుల పదోన్నతులను సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
సోమవారం 4 ఆగస్టు 2025
పేజీలు : 10


# భూ నిర్వాసితులతో బలవంతపు భూసేకరణ ఆపాలి

దామరగిద్ద మండలంలోని ఆయా గ్రామాల భూ నిర్వాసితులతో బలవంతపు భూసేకరణ ఆపాలని ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భూ నిర్వాసితులతో కలిసి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైటయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ క్రింద మొదటి విడతగా సేకరిస్తున్న భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరకు 14లక్షలు మాత్రమే ఇస్తామని రైతులను



# అక్రమాల అడ్డుకట్టకు కసరత్తు



**ఆత్మకూరు**

మత్స్య సహకార సంఘాల సభ్యులకు జీవనాధారమైన చెరువులు, జలాశయాల వద్ద సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. వీటి రక్షణతో పాటు చేపల పెంపకంలో అవినీతి, అక్రమాలు అరికట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది. ఇటీవలే రాష్ట్ర పశు సంవర్ధక, పాడి, మత్స్య, యువజన, క్రీడల సంక్షేమశాఖ మంత్రి వాకిటి శ్రీహరి వీటికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్రంలో మత్స్య సహకార సంఘాలు ఉన్న చెరువులు, జలాశయాల వద్ద తొమ్మిది అంశాల సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. చెరువులు, జలాశయాల వద్ద వాటి విస్తీర్ణం, నీటి సామర్థ్యం, ఆయకట్టు, ఆయకట్టుదారులు, మత్స్యకార సంఘం సభ్యులు, శిఖం భూమి, దేవాలయాల భూమి, ప్రైవేటు భూములు (ఏక్ ఫసల్), చేప పిల్లల విడుదలకు చేసిన ఖర్చు మొత్తం వివరాలు బోర్డులపై నమోదు చేయాలని మార్గదర్శకాల్లో పొందుపరుస్తున్నారు. చేపపిల్లల విడుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పథకాల ఆర్థికసాయం నమోదు చేయనున్నారు. చెరువు నీటిలో పోషక విలువలు, సాంద్రత, ఏ రకాల చేప పిల్లలను ఎంత మేరకు విడుదల చేశారు, విడుదల తేదీ, మత్స్య సహకార సంఘాల వివరాలు నమోదు చేయడం ద్వారా పారదర్శకత పాటించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా చెరువులు, జలాశయాల్లో ప్రభుత్వ పరంగా ఏటా విడుదల చేస్తున్న చేపపిల్లల కొనుగోళ్లు, విడుదలలో అవినీతి, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుత్తేదార్లు నిబంధనలకు విరుద్ధంగా నాణ్యతలేని, తక్కువ పరిమాణం గల చేపపిల్లలు విడుదల చేస్తూ పబ్బం గడుపుతున్నారు. వాటి బరువు, పొడవును పరిగణలోకి తీసుకోవడంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడాన్ని గుత్తేదార్లు సొమ్ము చేసుకుంటున్నారు.

కొన్ని చోట్ల చెరువులు, జలాశయాలు ఆక్రమణకు గురయ్యాయి. చేపపిల్లల పెంపకంలో అవినీతి మితిమీరింది. రెవెన్యూ, నీటిపారుదలశాఖ, మత్స్యశాఖల మధ్య సమన్వయం కొరవడటంతో అక్రమార్కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. చెరువులు, జలాశయాల ఆక్రమణలు, చేప పిల్లల పెంపకంలో అవినీతిని అరికట్టేందుకే కొత్త కార్యక్రమాన్ని రూపొందించాం. రైతులతో పాటు మత్స్యకారులు సాగునీటి వనరులపై అవగాహన కలిగి ఉండాలి.

# పంపుడ్ స్టోరేజ్ ని వినియోగంలోకి తీసుకురావాలి





-రాబోయే 20 ఏళ్లకు సరిపడా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలి

-ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నాగర్ కర్నూల్ : ఆగష్టు 03 ప్రజా జ్యోతి** హైడల్ పవర్ తోబాటు పంపడ్ స్టోరేజ్ తో పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి చేసి వినియోగం లోకి తీసుకుని రావాలని అందుకోసం రాష్ట్రంలో ఇరవై మూడు పాయింట్ లను ను గుర్తించి వాటి మీద సమగ్రమైన రిపోర్ట్ ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం జెన్ కో,ట్రాన్స్ కో అధికారులతో కొల్లాపూర్ నియోజకవర్గం లోని సోమశిల వద్ద సమీక్ష సమావేశం నిర్వహించారు. జూరాల నుంచి పులిచింతల వరకు కృష్ణా మీద ఉన్న హైడల్ పవర్ ప్రాజెక్ట్ లను సమీక్ష చేసి అధికారులకు ఆదేశాలు ఇస్తూ అవసరమయితే ప్రపంచ పేరుగాంచిన కన్సల్టెంట్ ల సేవలను ఉపయోగించు కోవాలన్నారు.సోలార్ ద్వారా పగలు జరిగే ఉత్పత్తినీ స్టోరేజ్ చేసి రాత్రివేళ ఉపయోగానికి అవసరమైన సాంకేతికను దానికి. అవసరమైన స్టోరేజ్ వ్యవస్థను రూపొందించు కోవాలని ,ముందుచూపుతో అత్యాధునికమైన సాంకేతికత ను పరిచయం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం 1978 లో నాటి పాలకులు,ఇంజనీర్లు లోతుగా అధ్యయనం చేసి రివర్స్ పంపింగ్ కోసం ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జపాన్ కు చెందిన తొషిభా,మిస్టుబిషిలాంటి సంస్థల సాంకేతికతను ఉపయోగించిన నాటిపాలకుల ముందు చూపును వారి సేవలను కొనియాడారు.రాబోయే తరాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యావరణ హితమైన పవర్ ను ఉత్పత్తి చేసి అందించాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో ఏటేటా పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ ను దృష్టిలో పెట్టుకుని రాబోయే ఇరవై ఏళ్లకు సరిపడా విద్యుత్తు డిమాండ్కు అవసరమైన ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిందిగా జెన్ కో అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఈ సంవత్సరం నిరంతరాయంగా డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్తు ను అందించిన సిబ్బందిని అభినందించారు. నుండి కింది సిబ్బంది దాకా వాళ్ళకి అవసరమైన సాంకేతికత ను పెంపొందించు కోవడానికి అవసరమైన సాంకేతికతను పెంపొందించు కోవడానికి అవసరమైన సిలబస్ రూపొందించి మూడు రోజుల ట్రైనింగ్ కోసం అవసరమైన సిలబస్ రూపకల్పన తోబాటు అవసరమైన నిపుణుల పర్యవేక్షణలో ట్రైనింగ్ ను నిర్వహించాలని దానికి అవసరమైన టెక్ ఎక్స్పోజర్ ఉన్న నిపుణుల ఆధ్వర్యంలో సిలబస్ ట్రైనింగ్ మాడ్యూల్ తాయారు చెయ్యాలని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్,ఫ్లోటింగ్ సోలార్,రూఫ్ సోలార్ థర్మల్ పవర్,పవన విద్యుత్తు,అణువిద్యుత్తు బ్యాటరీ స్టోరేజ్ లాంటి ప్రత్యామ్నాయ విద్యుత్తు కోసం వినియోగాన్ని ఎక్కువ మొత్తం లో అభివృద్ధి చేసుకోవాలి అని అన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే




**నాగర్ కర్నూల్ :(టౌన్) ఆగష్టు 03 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా వనితా క్లబ్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ అందరూ పాల్గొని ఫ్రెండ్షిప్ బాండ్లను కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకొని ఫ్రెండ్షిప్ డే ను వనితా క్లబ్ అధ్యక్షురాలు అర్థం లలిత ఆధ్వర్యంలో వైభవంగా జరుపుకున్నారు.

## శ్రీశైలం జలాశయానికి తగ్గిన వరద

-డ్యామ్ గేట్లు మూసివేసిన అధికారులు



**నాగర్ కర్నూల్ : ఆగష్టు 03 ప్రజా జ్యోతి** శ్రీ శైలం జలాశయానికి వరద తగ్గింది.ఇన్ఫ్లో 1,17,480,ఔట్ఫ్లో 65,851 క్యూసెక్కులు గా ఉంది,ప్రస్తుత నీటిమట్టం 882.10 అడుగులు కాగా పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు గా ఉంది విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# ఆత్మీయ సమ్మేళనాలతో ఆప్యాయతలను పెంపొందించవచ్చు

-తోటకూర మధుమోహన్

**నాగర్ కర్నూల్ : ఆగష్టు 03 ప్రజా జ్యోతి** ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట మధుమోహన్....... నాగర్ కుటుంబాలలో ఆప్యాయతను పెంచుకోవడంతో పాటు సంస్కృతి సాంప్రదాయాన్ని నిలబెట్టేందుకు ఆత్మీయ సమ్మేళనాలు ఎంతో దోహదం చేస్తాయని ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు ఆకుతోట మధుమోహన్ అన్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సుమారు 60 మంది కుటుంబ సభ్యులు అసోసియేషన్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపూర్ శ్రీ రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో పూజలు నిర్వహించేందుకు జిల్లా కేంద్రం నుండి తరలి వెళ్లినట్లు తెలిపారు. స్నేహితుల దినోత్సవం ఆప్యాయతలకు, అనుబంధాలకు దోహదం చేస్తుందని స్నేహితుల దినోత్సవాన్ని సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకునేందుకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సదస్సుకు జడ్చర్ల, గద్వాల ,మహబూబ్నగర్ కల్వకుర్తి, అచ్చంపేట,వనపర్తి నియోజకవర్గాల నుండి ఆర్యవైశ్య ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## బోనాల వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల లింగంపల్లి విలేజ్ లో బోనాల పండుగను పురస్కరించుకుని పోచమ్మ తల్లి,మహంకాళి తల్లి,నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో విలేజ్ కమిటీ వారి ఆహ్వానానికి శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేకపూడి గాంధీ, ఎంబీసీ ఛైర్మెన్ జెరిపేటి జైపాల్ తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.కార్పొరేటర్ మాట్లాడుతూ..అమ్మవారి కృప ఎల్లప్పుడూ శేరిలింగంపల్లి ప్రజలపై ఉండాలని, ప్రతి ఇంట్లో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం నిలకడగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.బోనాల వేడుకను, ఫలహారం బండి, తొట్టేల ఊరేగింపుల్లో అందరూ కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, ఎస్ఎల్ విడి సి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, కమిటీ జెనరల్ సెక్రటరీ దేవులపల్లి శ్రీనివాస్, పాశం రాజు, అధ్యక్షులు మేకల కృష్ణ, సోమయ్య యాదవ్, నీలి జ్ఞానేశ్వర్,ప్రణయ్ ముదిరాజ్, బయ్య మల్లేష్ గౌడ్,సుభాష్ రాథోడ్,సూర్య రాథోడ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ కలెక్టర్ హరిచందనపై సీఎస్కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్

**హైదరాబాద్ :** కలెక్టర్ హరిచందన, సివిల్ సప్లైస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ రేషన్ కార్డుల విషయంలో తప్పుడు ప్రకటనలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించారని బీఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణకు ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్ గౌడ్ ఫిర్యాదు చేశారు. ఇటీవల హైదరాబాద్ బంజారాహిల్స్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో హరిచందన, డీఎస్ చౌహాన్ పాల్గొన్నారని.. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేశారని వారు ఆ లేఖలో పేర్కొన్నారు. 'గత పదేళ్లలో కొత్త రేషన్ కార్డుల ఇచ్చిన దాఖలాలు లేవు. చాలామంది దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఒక్కటి కూడా ఇవ్వలేదు' అని డీఎస్ చౌహాన్ అన్నారని తెలిపారు. అలాగే 'గత 12 ఏళ్ల కింద నేను సబ్ కలెక్టర్గా ఉన్నప్పుడు రేషన్ కార్డులు ఇచ్చాం. మళ్లీ ఇప్పుడే ఇస్తున్నాం' అని హరిచందన వ్యాఖ్యానించారని పేర్కొన్నారు.

# దొంగతన కేసులను వేగవంతంగా చేంధించిన పోలీసులు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 03: అలంపూర్ నియోజకవర్గం** ఎర్రవల్లి మరియు ఉదండాపూర్,మల్దకల్ లలోని ఎలక్ట్రికల్ షాపులో దొంగతనాన్ని ఛేదించిన పోలీసులు రూ. 41000/-నగదు ఇత్తడి, రాగి మరియు ఒక ఆటో స్వాధీనం నిందితులను అరెస్ట్ ఇటిక్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రవల్లి, మరియు ఉదండాపూర్ గ్రామాలలోని ఎలక్ట్రికల్ షాపులలో దొంగతనాన్ని పోలీసులు వేగంగా ఛేదించారు.ఈ కేసులో ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుండి రూ.41వేలు నగదు,30 కిలోల రాగి, 15 కిలోల ఇత్తడి, ఆటో నెం: ఏపీ 21 టిఏ1463, ను స్వాధీనం చేసుకున్నారు.ఒకరు పరారీలో ఉన్నారు.

**కేసుల వివరాలు:**

2025 జూలై 19వ తేదీన రాత్రి సమయంలో 11 గంటలకు ఎర్రవల్లి చౌరస్తా రోడ్ లో ఉన్న బి,కే,ఎస్ ట్రేడర్స్,సుధాకర్ ఇంజనీరింగ్ షాప్, వెంకటేశ్వర ట్రేడర్స్ లలో గుర్తు తెలియని దొంగలు రేకులు కట్ చేసి షాపులలో ఉన్న నగదు 12500/- రూపాయలు, ఒక మొబైల్ ఫోన్,ఇక శాంసంగ్ టాబ్ మరియు 3 కిలోల రాగి దొంగలించారని గోపి ఇచ్చిన పిర్యాదు మేరకు ఇటిక్యాల ఇటిక్యాల ఎస్ఐ వి,వెంకటేష్ కేసు నెం 111/2025 యూ/ఎస్ 331(4), 305 బి ఎన్ ఎస్ లో నమోదు చేసినారు.తేదీ :25.07.2025 నాడు రాత్రి సమయంలో ఉదండాపూర్ గ్రామంలో ఖాజామియాకు చెందిన హొటల్ కు ఉన్న రేకులను కట్ చేసి షాప్ లో ఉన్న నగదు 2500/- రూపాయలను మరియు రామకృష్ణ రెడ్డి కి చెందిన ఇంజనీరింగ్ షాప్ లో ఉన్న నగదు 7500/-ను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగలించారని ఖాజామియా ఇచ్చిన పిర్యాదు మేరకు ఇటిక్యాల ఎస్ ఐ వి, వెంకటేష్ కేసు నెం:113/2025 యూ/ఎస్ 331(4) 305 బి ఎన్ ఎస్ నమోదు చేసినారు. అయితే తేదీ 02.08.2025 నాడు ఉదయం 06:00 గంటల సమయంలో ఇటిక్యాల పోలీస్ వారు ఎర్రవల్లి చౌరస్తా రోడ్ లో వాహనాలను తనకి చేస్తుండగా కర్నూల్ నుండి పెబ్బేర్ వైపు వెళుతున్న ఒక ఆటో లో ఇద్దరు వ్యక్తులు వస్తూ ఎర్రవల్లి చౌరస్తా రోడ్ లో పోలీస్ వారిని చూసి పారిపోతుండగా ఇటిక్యాల పోలీస్ వారు పట్టుకొని విచారించగా ఎర్రవల్లిలో మరియు ఉదండాపూర్ లో మరియు మల్దకల్ లో చేసిన దొంగతనాలను ఒప్పుకున్నారు,అలాగే ఫిబ్రవరి,మార్చ్ నెలలో శాంతినగర్,అయిజ, ఉండవెల్లి,ధర్మవరం ఏపీ లలో చేసిన దొంగతనాలు ఒప్పుకున్నారు.

**నేరస్తుల వివరాలు:**

ఏ1.మాదిగ జార్జ్ తండ్రి దేవిడ్,వయస్సు 28 సం" కులం మాదిగ, వృత్తి:కూలి నివాసం శనగండ్ల గ్రామం గూడూర్ మండలం కర్నూల్ జిల్లా. ఏ -2.రెడ్డి శేఖర్ తండ్రి రమణ,వయసు23 సం" కులం మాదిగ,వృత్తి కూలి నివాసం గుండ్లపల్లి గ్రామం టీ సుండుపల్లి మండల్ కడప జిల్లా ఏ -3.రవి నివాసం కర్నూల్ టౌన్. పై ముగ్గురిలో ఏ 1 అండ్ ఏ 2 ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. వారి నుండి నగదు రూ. 41 వేలు నగదు,30 కిలోల రాగి,15 కిలోల ఇత్తడి,ఆటో నెం: ఏపీ 21 టి ఏ 1463 స్వాధీనం చేసుకున్నారు.వారిని అరెస్ట్ చేయడంలో ఇటిక్యాల ఎస్ ఐ వి వెంకటేష్,పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ సుధాకర్ పీసీలు మహేష్,మున్వర్ పాషా,నజీర్,పవిత్రులు పాల్గొన్నారు. పోలీస్ శాఖ విజ్ఞప్తి: ప్రజలు తమ ఆస్తిని రక్షించుకోవడంలో అప్రమత్తంగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.శాంతినగర్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేయడంలో విజయవంతంగా పనిచేసిన తమ సిబ్బందిని అభినందిస్తున్నారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు..



**చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి) ఆగస్టు 3 ఆదివారం** చిన్నంబావి మండల పెద్ద మారూర్ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల్లో ఉన్న స్నేహితులు అందరూ కూడా ఆదివారము కలుసుకొని ఒకరికి ఒకరు హ్యాపీ ఫ్రెండ్షిప్ డే అని చెప్పుకున్నారు. తదుపరి సంవత్సరానికి ఒకసారి వచ్చే స్నేహితుల దినోత్సవం వేడుకలను స్నేహితులు అందరూ కూడా కలుసుకొని ఒక పండుగ వాతావరణం లా కనిపించింది.చుట్టాలు, బంధువుల్లో మిళితమైన లక్షణాలు ఉంటాయి. స్నేహితుడులో ఉండేది "హితుడు" మాత్రమే. చుట్టరికం రక్తసంబంధం. బంధుత్వం ఒక ఏర్పాటు. మొదటిది పుట్టుకతోనే లభించే బంధం. కొనవరకూ నిలిచేది. రెండవది రెండు కుటుంబాల కలయిక వల్ల ఏర్పడేది. తాత్కాలికం అని అనలేము గానీ, ఒకరికొకరు మాత్రం కాదు.స్నేహితుడు కానీ, స్నేహితురాలు కానీ, మన ఆలోచనకు, మన మనస్సుకు దగ్గరైన బంధం. ఏమీ కారు, కానీ, అన్నీ వారే. తలచుకుంటే తలుపులు తెరుచుకుంటాయి. మాటలకు కళ్ళు చెమరుస్తాయి. ఎదుట పడితే ఆలింగనమే ఆలవాలం.మనసుని పంచుకోవాలని ఉంటుంది, దాపరికం లేకుండా. మనసు తేలిక పడుతుంది. ఎందుకంటే, ఆ బంధం పాలలా స్వచ్ఛమైనది, నీరులా పారదర్శకమైనది. చుట్టాలు మనతో ఉండవచ్చు,దూరాభారాలలో ఉండి ఉండవచ్చు. బంధం మాత్రం శాశ్వతం. బంధువులు దగ్గరగా ఉన్నా, అవసరం కలగాలి. అవకాశం రావాలి. స్నేహం మాత్రం ఎప్పుడూ మనసులో మన ఆలోచనల్లోనే ఉంటుంది. స్నేహబంధం చుట్టరికం, బంధుత్వం కన్నా గొప్పది. హిమాలయాలు ఎంత ఎత్తులో, ఎంత దూరంలో ఉన్నా, కరిగి క్షణంలో చెంత చేరవూ."స్నేహితుల దినోత్సవం

## ఉద్యోగుల బకాయి మొత్తాన్ని వేంటనే చెల్లించాలి

-ఉద్యోగుల జే ఏ సి డిమాండ్




**నాగర్ కర్నూల్ : ( టౌన్ )ఆగష్టు 03ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో భవనం కొల్లాపూర్ చౌరస్తాలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర పభుత్వ ఉద్యోగస్తుల ఐక్య కార్యాచరణ వేదిక కార్యవర్గ సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు భావండ్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో ఉద్యగ, ఉపాధ్యాయ పెన్షనర్ ల సంఘ నాయకులు పాల్గొని రాష్ట్ర పిలుపు మేరకు ఆగస్టు 15 లోపు ప్రభుత్వం ఉద్యోగస్తుల సమస్యల ప్రత్యక్ష కార్యాచరణకు ఉద్యోగులను సమాయత్తం చేస్తూ సన్నహక సమావేశం జరిపి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు న్యాయంగా ఇవ్వవలసిన ప్రభుత్వం బకాయి పడిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు.ఆర్థికేతర విషయాలతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని వాటిని పరిశీలించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ జనరల్ పి.రాజశేఖర్ రావు, అదనపు సెక్రటరీ డి.సత్యనారాయణ రెడ్డి కో చైర్మన్ డాక్టర్ యం.శ్రీధర్ శర్మ, టిఎస్ యుటిఎఫ్ కె.శ్రీధర్ రావు.ఎస్టీయు సిహెచ్ వెంకట్, ఫైనాన్స్ సెక్రటరీ షర్పోద్దీన్ పెన్షనర్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ శ్రీధర్, సురేందర్ రెడ్డి,డి. మురళి, ఆర్. కృష్ణ, లక్ష్మీనరసింహ రావు,నిరంజన్ యాదవ్, రమేష్, పబ్లిసిటీ సెక్రటరీ కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరుణమ్మను కలిసిన బాదేపల్లి శతాబ్ది ఉత్సవ కమిటీ సభ్యులు



**జడ్చర్ల నియోజకవర్గం బీ ఆగస్టు 03 ప్రజా జ్యోతి బీ మహబూబ్ నగర్ పార్లమెంట్** సభ్యులు డీకే అరుణను ఆదివారం మహబూబ్ నగర్ లోని ఆమె నివాసంలో బాదేపల్లి హైస్కూల్ శతాబ్ది ఉత్సవ కమిటీ కార్యవర్గం కలుసుకుంది. ఈ సందర్భంగా నవంబర్ 27, 28, 29లలో నిర్వహించే మూడు రోజుల ఉత్సవాలకు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ప్రధానంగా రాష్ట్రపతి ద్రౌపదిముర్మూ ను ఉత్సవాలకు తీసుకురావాలని కార్యవర్గం కోరారు. పాఠశాలను సైతం విజిట్ చేయాలని విన్నవించారు. స్పందించిన ఆమె రాష్ట్రపతిని ఆహ్వానిస్తూ పాఠశాల నుంచి మెయిల్ చేయాలని సూచించారు. అలాగే తాను సైతం మెయిల్ చేస్తూ అపాయింట్మెంట్ కోరుతానని భరోసా ఇచ్చారు. ఉత్సవాలకు కేంద్రమంత్రులను తీసుకురావాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఎంపీ ని కలిసిన వారిలో ఎంఈఓ మంజులాదేవి, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి చక్రవర్తుల రమణాచార్యులు, కోశాధికారి మేడిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు జీనురాల సత్యం ఆకుల వెంకటేష్, సంతోష్ చారి, శ్రీహరి, ప్రకాష్, అర్జున్, కార్యనిర్వహణ కార్యదర్శి కంచుకోట ఆనంద్, నరేష్, మహిళా కమిటీ అధ్యక్షురాలు మౌనిక,సయ్యద్ ఇబ్రహీం, గోపాల్, స్వాతి, ప్రసన్న, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శంకర్ బాబు తదితరులు ఉన్నారు.

# భూ నిర్వాసితులతో బలవంతపు భూసేకరణ ఆపాలి





– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్

**దామరగిద్ద ఆగస్టు 3(ప్రజా జ్యోతి):** దామరగిద్ద మండలంలోని ఆయా గ్రామాల భూ నిర్వాసితులతో బలవంతపు భూసేకరణ ఆపాలని ఆదివారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భూ నిర్వాసితులతో కలిసి మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైటయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ క్రింద మొదటి విడతగా సేకరిస్తున్న భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరకు 14లక్షలు మాత్రమే ఇస్తామని రైతులను భయపెట్టి తీసుకోవడం రైతులను రోడ్డుపాల్జేయడం తప్ప మరొకటి కాదన్నారు. ప్రభుత్వం పునరాలోచించుకొని బయటి మార్కెట్ ధరను పరిగణనలో తీసుకొని ఎకరం 50లక్షలు తగ్గకుండా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి నియోజకవర్గానికి ఒక న్యాయం ఇంకో ప్రాంతానికి మరోరకంగా చూడడం భావ్యం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే భూసేకరణ ఆపి రైతులతో చర్చించిన ఏ పై ముందుకెళ్లాలని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో జోషి మొగులప్ప శ్రీనివాస్ రెడ్డి నర్సిరెడ్డి చంద్రశేకర్ అశోక్ నారాయణ బాల్రాజ్ కుమ్మరి రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఉపాధ్యాయుల పదోన్నతులు





-డీఈఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ : ఆగష్టు 03 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధ్యాయ పదోన్నతుల ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభం అయిందని,ఉపాధ్యాయుల పదోన్నతులను సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన ఉపాధ్యాయుల నుంచి 39 మంది జీహెచ్ఎంలుగా, 109 మంది స్కూల్ అసిస్టెంట్లు, 22 మంది పీఎస్ హెచ్ఎంలు పదోన్నతి పొందనున్నారని ఆయన తెలిపారు. ఆదివారం డిఇఓ కార్యాలయంలో ఇటీవలే విడుదల చేసిన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా పై ఉపాధ్యాయుల అభ్యంతరాలను స్వీకరించినట్లు డిఇఓ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో అర్హులైన ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఆధారంగానే ఉపాధ్యాయుల పదోన్నతి ప్రక్రియలు చేపట్టడం జరిగిందని ముందుగా జిల్లా వ్యాప్తంగా 36 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జిహెచ్ఎంలు, మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఖాళీగా ఉన్న జి.హెచ్.ఎం ల పదోన్నతులకై జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ ల సీనియారిటీ జాబితా ను ప్రాంతీయ విద్యా సంచాలకులు హైదరాబాద్ కు పంపించడం జరిగిందని,జిహెచ్ఎంల పదోన్నతుల వివరాలు ఆర్జెడి కార్యాలయం నుండి వెల్లడి కానున్నాయని తెలిపారు.జిల్లాలో ఖాళీల ఆధారంగా అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్ జి టి)ల సీనియారిటీ జాబితా ప్రకారం 138 మంది ఉపాధ్యాయులకు సబ్జెక్టుల వారీగా పదోన్నతులను కల్పించనున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. లోకల్ బాడీ పాఠశాలల్లో ఖాళీలవారిగా పదోన్నతుల వివరాలు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గా (ఎల్ ఎఫ్ ఎల్) 22 మంది, గణితంలో 11మంది,భౌతిక శాస్త్రం లో ఇద్దరికీ,జీవశాస్త్రంలో 16మందికి,సాంఘిక శాస్త్రంలో 25 మంది కి,హిందీలో 10 మందికి, తెలుగులో 8 మందికి,ఇంగ్లీషులో 8 మందికి, ఫిజికల్ డైరెక్టర్ గా ఒక్కరికి, లోకల్ బాడీ ఉర్దూ మీడియం లో గణితంలో ఒక్కరికి, బయో సైన్స్ లో ఒక్కరికి, సోషల్ లో ఇద్దరికీ,స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ లాంగ్వేజ్ లో ముగ్గురికి,ఉర్దూ, స్కూల్ అసిస్టెంట్ స్పెషల్ ఎడ్యుకేషన్ లో 15 మంది లోకల్ బాడీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించనున్నట్లు డిఇఓ తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో గణితంలో ఒక్కరికి, ఫిజికల్ సైన్స్ లో ఇద్దరికీ,బయో సైన్స్ ఒక్కరికి ఇంగ్లీషులో ఇద్దరికీ, సోషల్ లో ఒక్కరికి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను సమర్థవంతంగా సీనియర్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులతో కమిటీని ఏర్పాటుచేసి సీనియారిటీ జాబితాలను విద్యాశాఖ ఆన్లైన్లో నమోదు చేశామని సబ్జెక్టుల వారిగా పాఠశాలల ఖాళీల వివరాలతో పాటు ఉపాధ్యాయుల ప్రమోషన్ల తుది జాబితాను మంగళవారం విడుదల చెయ్యనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య,ఏసీ రాజశేఖర్ రావ్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్,ఎంఈఓ భాస్కర్ రెడ్డి,వెంకటేశ్వర్లు శెట్టి,సెక్టోరియల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

– దామరగిద్ద ఎస్ఐ రాజు



**దామరగిద్ద ఆగస్టు 3(ప్రజా జ్యోతి):** దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిఎస్ 06 యుడి 5278 టిప్పర్ను మద్దెల బీడు గ్రామ శివారులో ఆదివారం దామరగిద్ద పోలీసులు పట్టుకొని విచారించగా టిప్పర్ డ్రైవర్ తిప్పగేరి నరేష్ చంద్రప్ప ఓనర్ భగవంతు శివప్ప శాసనపల్లి గ్రామం అనే వ్యక్తి మక్తల్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మద్దెలబీడు గ్రామ శివారులో పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి డ్రైవర్ ఓనర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజు తెలిపారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా క్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## పెయింటర్స్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**నాగర్ కర్నూల్ :(టౌన్) ఆగష్టు 03 ప్రజా జ్యోతి** వివేకానంద్ పెయింటర్స్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా ఏం.సిమ్మయ్య,ఉపాధ్యక్షుడిగా కే.శివ సాయి కార్యదర్శిగా ఎం.చక్రవర్తి,సహాయ కార్యదర్శి గా ఏ. నిరంజన్, ఎండి.రహీం,కోశాధికారి గా జి.నాగరాజ్.ప్రచార కార్యదర్శిగా కే.శేఖర్ లతో పాటు సభ్యులు గా ఏ .కృష్ణ,కే. శివరాం, ఎం.రాజు, కే.రమేష్ జే.అనంతయ్య,మల్లేష్ సలహాదారులుగా ఆర్. నందు, శంకర్ గౌరవ అధ్యక్షులుగా ఏం. శీను, ఎస్.ఆనంద్ ఆర్గనైజర్ కార్యదర్శిగా ఆర్.శ్రీను లను కమిటీ ఎన్నుకోవడం జరిగింది.

## ఆవోప ఆధ్వర్యంలో విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్



**నాగర్ కర్నూల్ : ( టౌన్ )ఆగష్టు 03 ప్రజా జ్యోతి** 2025 మార్చి నెలలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో 90% పైగా మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు నాగర్ కర్నూల్ తరపున మెరిట్ అవార్డ్స్ ప్రకటించడం జరిగింది .పదవ తరగతిలో 15 మంది విద్యార్థులకు, సీనియర్ ఇంటర్లో 03 మంది విద్యార్థులకు, నీట్ ర్యాంక్ సాధించిన అమ్మాయికి మెరిట్ అవార్డు,ప్రశంసా పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు మిడిదిడ్డి రామకృష్ణ,జనరల్ సెక్రెటరీ గుమ్మడవెల్లి, కోశాధికారి బీసం రాఘువేంద్ర స్వామి,ఆవోప సభ్యులు పాల్గొన్నారు